## నకిలీ ముష్కరుల సెర నుండి ఎలా కాపాడాలి..సీ విజిల్



సఖినేటిపల్లి నవంబర్ 15, ప్రభాత వార్త: సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం లో సముద్ర తీరంలో రక్షణ కొరకు నేవి, సివిల్, మెరూన్, పోస్టు గార్డులు పోలీసులు, సీ విజిల్ కార్యక్రమము నిర్వహించినారు. తీరం వెంబడి నకిలీ ముష్కరులు గా తీరం వెబడి లైట్ హౌస్, టెంపుల్, హార్బర్ ఏదైనా కావచ్చు, రక్షణ భద్రతా వలయాలు గూర్చి  ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రెండు రోజులు ఈ ఘస్తి నిర్వహించేదరు. మెరైన్ సి ఎ బొక్కా పెద్దిరాజు, ఎస్ ఐ సోమశేఖర రెడ్డి, మండలాల రక్షణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సజావుగా సాగిన సామాజిక తనిఖీ



ప్రత్తిపాడు నవంబర్ 15 ప్రబాతవారత: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని అవినీతి అక్రమాలకు తావు లేకుండా సిబ్బంది పనిచేస్తున్నారని మరింత పనిచేయాలని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే లక్ష్యమని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ప్రతిపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని 2020-21 ఏడాదిగాను 12 కోట్ల 45 లక్షల రూపాయల పని దినాలకు, 2021-220 సంబంధించి తొమ్మిది కోట్ల 51, చిలరి రూపాయల 10 దినాలకు సామాజిక తనిఖీ నిర్వహించారు. సుమారు పది రోజులపాటు ప్రత్తిపాడు మండలంలోని 23 పంచాయతీ లలో ఇప్పటివరకు జరిగిన ఉపాధి హామీ జాతీయ గ్రామీణ పనులు, పంచాయతీరాజ్ పనులు, ఆర్డబ్ల్యూఎస్ పనులు, సోషల్ ఫారెస్ట్ పనులు, ఐటిడిఏ పనులు, ఏపీ ఈడబ్ల్యూడిఐసి పనులు, సంబంధించి సామాజిక తనిఖీ నివేదికలను గ్రామపంచాయతీలు వారిగా నిర్వహించారు. ఎంపీడీవో ఎస్  వెంకట చలం అధ్యక్షతన ఏపీవో అమరాధి నాయుడు పర్యవేక్షణలో సామాజిక తనిఖీ వివరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ గొళ్ళ క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, మండల ఉపాధ్యక్షులు ఏనుగు శ్రీను, తదితరులు పాల్గొని మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను మాట్లాడారు. తనిఖీ నివేదికను పరిశీలించారు. ఈ సామాజిక వేదిక స్టేట్ రీసెర్చ్ పర్సన్ పి.రవి నేతృత్వంలో గ్రామాల వారీగా నిర్వహించిన సర్వేను, తనిఖీలను, డిఆర్పిలు వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు కే.కొండారావు, కే.శ్రీనివాస్, ఏ.రామ్ కుమార్, వి.సతీష్, సిహెచ్. భాను ప్రకాష్, తనిఖీ నివేదికను డిఆర్పిలు ఎల్.మధులత,జి.పద్మావతి, వివో కెవి రమణ, ఏ.సురేష్, కే. ప్రసాద్, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం..

### - బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీ లో ఉద్యోగం

### కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం నవంబర్ 15, ప్రభాతవార్త బ్యూరో :దేవరపల్లి కొండగూడెం విజన్ డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో జరిగిన ప్రమాదం లో మృతి చెందిన బాధిత కుటుంబాలకు చెందిన ఒకొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం కంపెనీ వారి నిర్లక్ష్యం కారణంగా ప్రాథమిక విచారణ లో తెలియ వచ్చిందని, పూర్తి స్థాయి విచారణ కు ఆదేశించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.  ఈ ప్రమాదం కారణంగా దుంగ మహిదర్, ఎంగాల రత్నబాబు, సత్యనారాయణ అనే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారన్నారు. పంచనామా నిమిత్తం మృతదేహాలు కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలకు  చెందిన చదువుకున్న వ్యక్తికి ఒకరికి కంపెనీ లో ఉద్యోగం,  అంతిమ సంస్కరాలు కోసం తక్షణ ఆర్థిక సహాయం గా కంపెనీ తరపున ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.



## పోలవరం ఇండ్ల ప్యాకేజీ కి సంబంధించి ఈనెల 17న గ్రామసభలు



కూనవరం ప్రభాతవార్త నవంబరు :15:  ఈనెల 17న కూనవరంలో పోలవరం ఇండ్ల ప్యాకేజీకి సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారి  సుబ్బారావు ఆదేశాల మేరకు మండల రెవిన్యూ అదికారిని అనసూయ తెలిపారు. మండలంలో పోలవరం ప్రాజెక్టు వల్ల  ముంపు గ్రామాలకు సంబంధించి పేపర్ నోటిఫికేషన్ వచ్చిన గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17 గురువారం నాడు కూనవరంలో ఉదయం 10 గంటలకు గ్రామసభను  నిర్వహించడం జరుగుతుందన్నరు. అదే రోజు  మధ్యాహ్నం రెండు గంటలకు కొండరాజుపేట పంద్రాజుపల్లి గ్రామాల్లో గ్రామసభను నిర్వహిస్తామని 18వ తేదీన శబరి కొత్తగూడెం వి ఆర్ పురం మండలంలోని రామవరం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తారని ప్రాథమిక ప్రకటనలో నమోదు కాబడిన ఇండ్లు పేర్లు మొదలగు వివరాల్లో అభ్యంతరాలు ఉన్న ఎడల గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తాహాశిల్దార్  తెలిపారు.

# వెండితెర ఆణిముత్యం మహానటుడు

## సూపర్ స్టార్ కృష్ణ అస్తమయం

### - తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం ఆ మహనీయుని జ్ఞాపకాలు చిరస్మరణీయం

వి. ఆర్. పురం, నవంబర్ 15,ప్రభాతవార్త : వెండితెర ఆణిముత్యం సూపర్ స్టార్ కృష్ణ (80) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో హైద్రాబాద్ గచ్చిబౌలిలోని కాంటినెంటర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు తుదిశ్వాస విడిచారు. సూపర్ స్టార్ కృష్ణ హఠాన్మరణంతో, తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా విషాధ చాయలు అలుముకున్నాయి. కృష్ణ కుటుంభ సభ్యులలతోపాటు ఆయన అభిమానులు, సినీలోకం శోకసంద్రంలో మునిగింది. కోట్లాది మంది కృష్ణ అభిమానులు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక కంటతడి పెట్టారు. కృష్ణ 1942 మే 31.న గుంటూరు జిల్లా, తెనాలి మండలం, బుర్రిపాలెం గ్రామంలోని వీరరాఘవయ్య చౌదరి నాగరత్నం దంపతుల అయిదుగురు సంతానంలో కృష్ణ తొలి సంతానంగా జన్మించారు. సూపర్ స్టార్ కృష్ణకు రమేష్ బాబు, మహేష్ బాబు, ముగ్గురు కూతుర్లు అయిదుగురు సంతానం. కృష పెద్దకుమారుడు రమేష్ బాబు, భార్య ఇందిరాప్రభ, ఇటివల కాలంలోనే మరణించగా, రెండవ భార్య విజయ నిర్మల ఏడాది క్రితమే మరణించారు. ఇద్దరు భార్యలు, పెద్ద కుమారుడి మరణంతో కృష్ణ కుంగిపోయి, ఆరోగ్యంగా ఉన్నట్లుండి గుండెపోటు రూపంలో అకాల మరణం చెందారు.

**తేనె మనసులు సినిమాతో హీరోగా రంగ ప్రవేశం......**

కృష్ణ 1965 లో తేనె మనసులు సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు. భారతదేశ చరిత్రలో మరో హీరోకి సాధ్యపడనంతగా 350 సినిమాల్లో నటించి రికార్డు సృష్టించారు. వారి తొలి చిత్రం తేనె మనసులు కాగా, 100 వ చిత్రం అల్లూరి సీతారామరాజు, 200 వ చిత్రం ఈనాడు, 300 వ చిత్రం తెలుగువీర లేవరా. కృష్ణ తొలిచిత్రం, 100.వ చిత్రం, 200 వ చిత్రం, 300 వ చిత్రం అన్ని రికార్డులు బ్రేక్ కాసినవే.


**అల్లూరి సీతారామరాజు సినిమాతో దేశ వ్యాప్తంగా క్షాతి..........**

సూపర్ స్టార్ కృష్ణకు అల్లూరి సీతారామరాజు సినిమాతో దేశ వ్యాప్తంగా క్షాతి పెరిగింది. ఆ సినిమాతో సూపర్ స్టార్ కృష్ణకు దేశం నలుమూలల అభిమానులు వెల్లు వెత్తారు. ఈ నేపద్యంలోలే మరో ఏ హీరోకి సాధ్యంకాని చెందగా, కృష్ణకు 2500 అభిమాన సంఘాలు ఏర్పడాయి. మహా నటుడిగా పేరు గాంచిన కృష్ణ, సేవా గుణం ఉన్న మంచి మనిషి గాను అంతే పేరు సాదించారు.

**కృష్ణకు అవార్డులు, రివార్డులకు కొదవేలేదు...........**


సినిమా ప్రపంచంలో ఒక వెలుగు వెలిగిన కృష్ణకు అవార్డులు, రివార్డులకు కొదవేలేదు. 350 సినిమాల్లో నటించిన కృష్ణ, తెలుగు తోపాటుగా, తమిళం, మళయాళం, హింది, ఇంగ్లీష్ సినిమాల్లో సైతం నటించి చరిత్ర సృష్టించారు. కృష్ణకు ఆంధ్రా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్, భారత ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్, ఫిల్మ్ ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం, ఎన్ టి ఆర్ జాతీయ పురస్కారం, 1976 లో నటశేఖర బిరుదు తోపాటు అనేక బిరుదులు దక్కాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం సైతం కృష్ణ పేరిట పోస్టల్ స్టాంపును విడదల చేయటం మరో విశేషం.

**ఎంపిగాను కృష్ణకు రాజకీయ ప్రస్తానం..........**



సినీ రంగంలో ఓ వెలుగు వెలిగిన సూపర్ స్టార్ కృష్ణ పార్లమెంట్ మెంబర్ గాను రాజకీయ ప్రస్తానం చేశారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రోత్సహంతో, కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరి 1989 లో ఏలూరు నుండి ఎంపిగా గెలిచారు. సూపర్ స్టార్ కృష్ణ మరణం పట్ల దేశ ప్రధాని మోది, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఏపి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్, తెలంగాణ ముఖ్యమంత్రి కె సి ఆర్, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటుగా, సినీ, రాజకీయ పుర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రేపు సూపర్ స్టార్ కృష్ణ అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వ లాంచనాలతో జరుగనున్నాయి.

## విజ్ఞానం మెరుగుకు పుస్తక పఠనం అవసరం



శంఖవరం : నవంబర్ 15 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తికి విజ్ఞానం మెరుగు పరుచుకునేందుకు పుస్తక పఠనం ఎంతో అవసరమని శంఖవరం ఎలిమెంటరీ మెయిన్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు కుర్రే వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో గల శాఖా గ్రంధాలయం ఆవరణలో గ్రంధాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించి, విధ్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంధ పాలకురాలు చెవల ప్రియాంక మాట్లాడుతూ గ్రంధాలయం ఒక విజ్ఞాన గనిగా నిలుస్తూ ఎందరో విధ్యార్థులు, నిరుధ్యోగుల జీవితాల్లో వెలుగు నింపుతుందన్నారు. పుస్తక పఠనం విజ్ఞానాన్ని పెంచేందుకు ఒక సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తక పఠనం చేసే విధానం, మంచి పుస్తకాల ఎంపిక వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.

# గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



ఏలేశ్వరం నవంబర్ 15 (ప్రభాతవార్త): 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శనను ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంధాలయ పాలకుడు బి రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు దోహదపడతాయి అన్నారు. ఎంత విలువైన పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించారు.

## ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్మిస్తున్న భవనాలు త్వరగా పూర్తిచేయాల. పి ఓ సూరజ్ గనోరే



రంపచోడవరం, నవంబర్ 15 ప్రభాత వార్త : ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్మిస్తున్న వివిధ భవనాలు త్వరితగతిన పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సూరజ్ గనోరే సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్మిస్తున్న భవనాలు పై సంబంధిత ఇంజనీర్లతో ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా పి ఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలో ఉన్న ఏడు మండలాలలో నాబార్డ్, సి సి డి పి, నిధులతో నిర్మిస్తున్న భవనాల ప్రగతిని ప్రాజెక్ట్ అధికారి మండలాల వారీగా నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు , నాబార్డ్, సి సి డి పి,నిధులు ఎంత వచ్చింది ఎంత ఖర్చుయింది ఇంకా ఎంత నిధులు అవసరమోగుచున్నవిది మండలాల వారీగా ఆయన ఆరా తీశారు, ఈ శాఖ ద్వారా నిర్మిస్తున్న కల్వట్, గోడౌన్లు. తదితర భవనాలకు ఇసుక, సిమెంటు, మెటల్ ఎక్కడ నుండి కొనుగోలు చేయుచున్నది అదేవిధంగా మెటల్ యూనిట్ ఖరీదు ఎంత ఇసుక యూనిట్ ఖరీదు ఎంత అదేవిధంగా ఇసుక, సిమెంటు, మెటల్ ఎంత పట్టుతున్నది తదితర వివరాలు ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు, గుడిస పర్యటక ప్రాంతాములో నిర్మిస్తున్న భవనాలు, బొదులూరు గ్రామంలో నిర్మిస్తున్న గోడన్ రాజవొమ్మంగి,అడ్డతీగల మండలల లో నిర్మిస్తున్న కల్వర్టులు,కు సంబంధించిన పనులు ఈ దశలో ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఈ భవనాలకు ఏ సైజు మెటలు అవసరమగుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు , గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న భవనాలన్నిటికీ కరెంటు తో సహా మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని అన్నారు, ఏజెన్సీలోని ఎంపిక చేసిన ప్రదేశాలలో హాట్ బజార్లు ఏర్పాటు చేయుటకు ఎక్కడెక్కడ ఎంపిక చేసింది ఆయన ఆరా తీశారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి. డేవిడ్ రాజ్, ఆస్టింటే ఇంజనీర్లు, సత్యనారాయణ, నాగరాజు, మహేశ్వర రావు, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు,

# చింతూరు డిగ్రీ కళాశాలలో బిర్సా ముండా జయంతి వేడుకలు



చింతూరు ప్రభాతవార్త నవంబర్:15 స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ ఆధ్వర్యంలో భారతీయ అటవిజాతుల స్వాతంత్ర్య సమరయోధుడు జానపద నాయకుడు బిర్సాముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన హక్కులను కాపాడేందుకు బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసి స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జి వెంకటరావు మాట్లాడుతూ జార?ండ్ అటవీ ప్రాంతంలో ఉద్యమానికి సారధ్యం వహించి అతిపిన్న వయసులోనే యోధునిగా గుర్తింపు పొందిన బిర్సాముండా జన్మదినాన్ని జనజాతీయ గౌరవ్ దివస్ గా జరుపుకోవడం ఎంతో అవశ్యకం మరియు రాబోవు తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యం శేఖర్ డాక్టర్ వై పద్మ, కె శైలజ కె శ్రీదేవి రాజబాబు ఆర్ మౌనిక, పి గౌతమి రమేష్,ఇతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్న సమారాధన



గండేపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మంగళవారం పురస్కరించుకుని భారీ అన్న సమారాధన నిర్వహించారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన దార్లంక మాణిక్యం దంపతులు దార్లంక నూకరాజు దంపతులు ఆర్థిక సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆలయ పూజారి వైష్ణవ దాసు నాగేశ్వరరావు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, సింధూరాభిషేకం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# పోల్లూరు జలపాతం లో యువకుడు మృతి



మోతుగూడెం ప్రభాతవార్త నవంబరు:15 : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పోల్లూరు గ్రామ సమీపాన వున్న జలపాతం వద్ద మంగళవారం ఉదయం తణుకు పట్టణం నకు చెందిన శివాసి పవన్ కుమార్ (19) జలపాతం లొ జారిపడి మృతి చెందాడు. తణుకు లొ కారు మెకానిక్ షెడ్లొ అతని మామయ్య నాగరాజు దగ్గర పని చేస్తున్నాడు. ఏడుగురు స్నేహితులు కలిసి పొల్లూరు జలపాతం చూడ్డానికి వచ్చారు. ప్రమాదవశాత్తు కాలు జారి నిట మునిగి పవన్ కుమార్ మృతి చెందాడు. ఎస్సై వి.సత్తిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఇంటింటికీ డాక్టర్



రావులపాలెం, నవంబరు 15 ( ప్రభాతవార్త) : మండల పరిధి గోపాలపురంలో మంగళవారం ఇంటింటికి డాక్టర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం 2 పరిధిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిర్ల రామచంద్రారెడ్డి (రాము) ప్రారంభించి గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇంటింటికీ డాక్టర్ అనే కార్యక్రమాన్ని సిఎం జగన్ రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ షాయిలేఖ, డాక్టర్ సుచరిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓపిలు చూస్తామని, మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 4 గం. వరకు ఇంటింటికీ వెళ్లి రోగులకు వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి నెల 67 రకాల మందులు, 14 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతీ నెలలో మూడవ మంగళవారం ఇంటింటికి డాక్టర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నిర్వహించ బడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బితి మోహనరావు, ఉప సర్పంచ్ మానే వినాయకరావు, జి.ఎన్.వి.రెడ్డి, గ్రామ కార్యదర్శి నిమ్మకాయల సాయిరాం, 104 వైద్యసిబ్బంది, పీహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తను పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



గండేపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కానుకోనుల శ్రీను రాజానగరం గానుగూడెం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటున్న తన కుమార్తెను ఇంటికి తీసుకొద్దాం అని బయలుదేరిన ఆయన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయనను రాజమండ్రి సాయి హాస్పిటల్ కి తీసుకెళ్లారు. ప్రమాదంలో అరి కాలు పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. వైద్యులు అరికాలు తొలగించారు. విషయం తెలిసిన వెంటనే జ్యోతుల నెహ్రూ రాజమండ్రి సాయి హాస్పిటల్ కి వెళ్లి శ్రీనుని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి ఆయనకు ప్రాణాప్రాయం నుంచి కాపాడారు ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కంటిపూడి సత్తిబాబు, కానుకొనల వాసు పాల్గొన్నవారు

# బిర్సా ముండా జయంతి కార్యక్రమం



రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త: రాజవొమ్మంగి మండల పరిషత్ లో 'బిర్ష ముండా' జయంతి కార్యక్రమం మంగళ వారం జరిగింది. ప్రజాప్రతినిధులు, మాహిళలు బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలలను వేశారు. ఈసందర్భంగా దాట్ల వెంకటేష్ రాజు మాట్లాడుతూ జార?ండ్ లోని ఉలిహాతు లో 1875 సం. నవంబరు 15న జన్మించిన బిర్ష ముండ అతిచిన్న వయస్సులోనే బ్రిటిష్ వలసదారులు పై తిరుగుబాటుగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు.రాంచీ లోని విమానాశ్రయం కు బిర్ష ముండా పేరు పెట్టారన్నారు.ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ఈ. ఓ.పి.ఆర్డీ వి.వి. శ్రీనివాసరావు, సర్పంచులు చీడి శివ,బూసరి సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, మండల సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, గడు ఓకుర్తి సెక్రటరీ కె. శిరీష,వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, మనోహర్ పాల్గొన్నారు.

**యువకులకు వాలీబాల్ కిట్లు వంపిణీ**

మంగళవారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కే షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చికిలింత గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్ కిట్లను సిఐ రవికుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్ ఐ కె. షరీఫ్, కానిస్టేబుల్ వి కిషోర్ యువకులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ ఈవోపీఆర్డిగా శ్రీనివాసరావు**

రాజవొమ్మంగి మండల పరిషత్ ఈవోపీఆర్డిగా శ్రీనివాసరావు విధుల్లోకి చేరినట్లుగా ఎంపీడీవో కే బాపన్నదొర తెలిపారు. ఏలేశ్వరం నుండి బదిలీపై వచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. సర్పంచులు కే మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, బూసరి సత్తిబాబు, జుర్రా బుజ్జమ్మ, మిరియాల గని లక్ష్మి, మిరియాల సత్యవతి లు ఈవోపీఆర్డిని పరిచయం చేసుకున్నారు.

# భూమి కోసం విముక్తి కోసం
# సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆవిర్భావం



ఏలేశ్వరం నవంబర్ 15 (ప్రభాతవార్త): సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఏలేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ కన్వీనర్ కామ్రేడ్ విమలక్క ముఖ్య అతిథిగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం విముక్తి కోసం భుక్తి కోసం పేదల కోసం పోరాటాలు చేయడానికి సిపిఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. తొలిత స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబట్టి, ఆదివాసి కళారూపాలతో ఎర్రజెండాల రెపరెపల మధ్య భారీ ర్యాలీ నిర్వహించి సభాస్థలికి చేరుకుని డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణను చేశారు. అనంతరం డాక్టర్ చిన్నిబిల్లి సత్యనారాయణ అధ్యక్షతన భారీ బహిరంగ సభను నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జాతీయ కన్వీనర్ విమలక్క, సైంటిస్ట్ మరియు ఇనాం ఇండియా సెక్రెటరీ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ,ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు ముఖ్యఅతిథిలుగా హాజరై ప్రసంగించారు. సిపిఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లో అనేక సమస్యలు ఉన్నాయని,సమస్యలపై పోరాడే దిశగా వినోద్ మిశ్రా ఆశయాలతో, వినోద్ మిశ్రా భావజాలం తో సిపిఐ( ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీని ఆవిరిభవిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సభలో ఏపీ హైకోర్టు ప్రముఖ న్యాయవాది ఎం చలపతి, ఆంధ్రప్రదేశ్ రైతుకులీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, రాష్ట్ర నాయకుడు కొండ దుర్గారావు, మైనార్టీ నాయకులు ఎండి అధికార్, కందుల ప్రసాద్ , సొమల కుసల, గుమ్మడి పాదాలమ్మ, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలి
## - ఆర్డీవో సీతారామారావు



గండేపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త): గండేపల్లి మండలంలో రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు తెలిపారు. దానిలో భాగంగా మంగళవారం తాసిల్దార్ చిన్నారావు ఆధ్వర్యంలో మండలంలో పలు రైతుల కల్లాల వద్దకు వెళ్లి ఆర్డీవో సీతారామారావు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 2807 క్వింటాలు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా మండలంలో ఎంపీడీవోకు నాలుగు, తాసిల్దార్ కి నాలుగు,వ్యవసాయ అధికారికి మూడు రైతు భరోసా కేంద్రం లు ఇవ్వడం జరిగిందని,తద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు వారు పర్యవేక్షించి రైతు వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేయడానికి సన్నద్ధం చేయడం జరుగుతుందన్నారు. అతి త్వరలోనే మద్దతు ధరకే రైతులు వద్ద నుండి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఎవరికి ఏ విధమైన సందేహాలు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరచాలని కోరారు.వీరి వెంట తాసిల్దార్ చిన్నారావు, వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి, ఆర్ఐ నాగేశ్వరరావు, సంబంధిత వీఆర్వోలు ఉన్నారు.

# ఆదిత్య లో జరిగిన విద్యార్థుల ఘర్షణపై కేసు నమోదు

గండేపల్లి నవంబర్ 15 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సాయంత్రం జరిగిన ఘర్షణ లో పలువురు విద్యార్థులకు గాయాలు కావడంతో, చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్లడంతో అక్కడ అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ మండలం రేపూరు గ్రామానికి చెందిన ముమ్మడి సాయి సూరంపాలెం ఆదిత్య కాలేజీ నందు బీటెక్ ఆఖరి సంవత్సరం సివిల్ ఇంజనీరు చదువుతున్నాడు. సాయి స్నేహితుడైన ఘంటసాల సాయి తేజ అతనితోపాటు ఆఖరి సంవత్సరం సివిల్ ఇంజనీర్ చదువుతున్నాడని, సాయి తేజ స్నేహితుడైన సుమన్ యశ్వంత్ డిప్లమా రెండవ సంవత్సరం చదువుచున్నాడని, సందీప్, నాగేంద్ర లు, సాయి తేజకు స్నేహితుడైన సుమన్ యశ్వంత్ గొడవ పడి తిట్టగా విషయాన్ని అడగడం కోసం సాయి, సాయి తేజ ఇద్దరు కలిసి సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో కాలేజీ నందు ఉన్న కాకినాడ బస్సులు పెట్టే గ్రౌండ్ వద్దకు వెళ్లగా అక్కడే ఉన్న సందీప్ నాగేంద్ర వారితో పాటు మరో స్నేహితుడు ముగ్గురు కలిసి మాతో గొడవపడి వాళ్లతో పాటు తెచ్చుకున్న కాంపస్ బాక్స్ లోని డివైడర్ తోనూ, చిన్నపాటి పదునైన ఆయుధంతోను నా ఎడమవైపు వెనుక భాగమున, మరియు ఎడమవైపు రిబ్స్ కింద భాగంలో పొడవుగా నాకు రక్తపు గాయాలు అయ్యాయని, పిఠాపురం గ్రామానికి చెందిన సాయి తేజ కు ఎడమ వైపు భుజంపై బాగాన, వీపు వెనక భాగమున పొడవగా రక్తపు గాయాలయ్యాయని, మా స్నేహితులైన భాస్కర్, హర్షలు వచ్చి మమ్మల్ని విడిపించి కాలేజీ బయటకు తీసుకుని రాగా, శివతేజకు ఫోన్ చేయగా అతను వచ్చి కారులో మమ్మల్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చి జాయిన్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిసింది. దీనిపై విద్యార్థి సంఘాల నాయకులు యాజమాన్యంతో మాట్లాడినట్లు సమాచారం.

# గోకవరంలో 30 లక్షల నిధులతో సంత మార్కెట్ పునః ప్రారంభం



గోకవరం. నవంబర్ 15. ప్రభాత. వార్త : గోకవరం మండలం, గోకవరం గ్రామంలో కొంత కాలంగా నిలిపివేసిన సంత మార్కెట్ పనులను ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు సూచనలు మేరకు గోకవరం గ్రామపంచాయతీ నిధులతో సుమారు 30 లక్షల నిధులతో మార్కెట్ పుర నిర్మాణము పనులు ప్రారంభించడం జరిగింది మరియు 20వేల లీటర్ల కెపాసిటీ గల జిఎల్ఆర్ ట్యాంకును నిర్మించడానికి సర్పంచ్ కొమరం శ్రావణి మరియు జెడ్పిటిసి దాసరి శ్రీరాంగ రమేష్ మరియు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మరియు వైస్ ప్రెసిడెంట్ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎంపీటీసీలు ప్రారంభించారు

# లవకుశ పాత్రధారి సుబ్రహ్మణ్యంకు ఘన సన్మానం



అయినవిల్లి, నవంబర్ 15 ( ప్రభాత వార్త ) : అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.జగన్నాధపురం గ్రామంలో లవకుశ సినిమా పాత్రధారి సుబ్రహ్మణ్యంను మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు వారి నివాస గృహంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాయకుల నైజం సంక్షోభంలోనే బయట పడతాయని అన్నారు. కరోనా సమయంలో కోవిడ్ బాధిత కుటుంబాలకు అండగా నిలిచి క్వారంటైన్ సెంటర్ గా తీర్చిదిద్దిన గంగుమళ్ళ ఇంటిని ఆయన సందర్శించారు. నిస్వార్థ సేవలు అందించిన గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులను అభినందించారు. ఆ ఉపద్రవ భయానక సమయంలో కరోనా మృత కళేబరాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించి సాహసోపేతమైన సేవలను ధైర్య సాహసాలకు శ్రీనివాస్ దంపతులకు అభినందనలు , కృతజ్ఞతలు తెలియజేయడానికి స్వయంగా వచ్చానని ఆయన అన్నారు. అలా నా సినీ ప్రస్థానం మొదలై పలు సినిమాల్లో బాల నటుడిగా గుర్తింపు పొందానని తెలిపారు. ఆ రోజుల్లో సినిమాలు వ్యాపార దృక్పథంతోనే కాకుండా విలువలతో కూడిన కథలతో ఉమ్మడి కుటుంబ కథా చిత్రాలుగా అటు సమాజాన్ని ఇటు ప్రజలను ప్రభావితం చేసేవని తెలిపారు. సినిమా హాల్లు అంటే మానసిక శిక్షణాలయాలుగా భాసిల్లేవని అందరి హృదయాల్లో పరోపకారం,సహృద్భావం,సమాజ హితం,మానసిక పరిపక్వత తద్వారా సమాజ శ్రేయస్సు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించి దేశభక్తిని పెంపొందించేవిగా ఉండేవన్నారు. సినీ రంగాన్ని నటీనటుల్ని చాలా పవిత్రంగా భావించే రోజులని గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు(బాబీ మాస్టారు), జయన శివయ్య స్వామి,రాజేంద్రప్రసాద్ స్వామి,కొప్పిశెట్టి నాగబాబు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబును సీఎం చేసేందుకు కూలి పనిచేస్తున్నారు. !




రావులపాలెం, నవంబరు 15, (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఇప్పటిదాకా రాష్ట్రంలో 30,25,000 మంది పేదలకు ఇళ్ళు మంజూరు చేసిందని, ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వంపై జనసేన పార్టీ నాయకులు బురదజల్లాలని చూస్తే ప్రజలే ఛీకొడతారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు జగనన్న ఇళ్ళు - పేదల కన్నీళ్ళు పేరుతో చేస్తున్న కార్యక్రమాలను ఖండించారు. కొత్తపేట నియోజకవర్గంలో 17 వేల ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసామని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావుడిగా ఇళ్ళ స్థలాల కాలనీల్లో తిరిగి జనసేన పార్టీ నాయకులు ఉనికి కోసం ఆరాటపడుతున్నారన్నారు. పేదలకు పంపిణీ చేసిన ఇళ్ళ స్థలాలను మెరక చేస్తుంటే అవినీతి అంటూ జనసేన నాయకులు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇళ్ళ స్థలాల పంపిణీ పూర్తి చేస్తే వారికి ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవనే భయంతో ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలా ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఇళ్ళ స్థలాల పంపిణీ, ఇళ్ళ నిర్మాణంపై జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ చేసిన ఆరోపణలపై నిలబడితే ఆ ఆరోపణలను రుజువు చేయాలని డిమాండ్ చేసారుఈ సమావేశంలో వైసీపీ నాయకులు కర్రి నాగిరెడ్డి, ముత్యాల వీరభద్రరావు, సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములా..పట్టా భూమిలా. జెడ్పీటీసీ ఉబ్బ సుస్మిత

ఎటపాక: నవంబర్ 15 : ( ప్రభాత వార్త): పోలవరం నిర్వాసితులకు పరిహారం అందించి నిర్వాసితులకు తగు న్యాయం చేయాలి అని జిల్లా పరిషత్ సమావేశం లో స్థానిక జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత అన్నారు. అలాగే మండల పరిధిలోని లక్ష్మి దేవి పేట గ్రామం లో ఉన్న భూములు పట్టా భూములా ప్రభుత్వ భూములా అనేది స్పష్టత లేదు అని వాటి పై కమిటి వేసి సమగ్ర విచారణ జరిపించాలి అని అన్నారు. గిరిజనేతరులు అక్రమంగా సాగు చేసుకుంటున్న భూములు పట్టా భూములు కాకుండా ప్రభుత్వ భూములు అయితే వాటిని ఆక్రమించిన వారి పై ఎల్.టి . ఆర్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. ఏజన్సీ ప్రాంతం లో గిరిజనేతరులు చేతుల్లో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి అని అన్నారు. అలాగే పురుషోత్త పట్నం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలి అని ,వాటి లో ఉన్న అక్రమ కట్టడాలు తొలగించాలి అని అన్నారు. ఎటపాక గ్రామంలో హెల్త్ కమ్యూనిటీ సెంటర్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. నెల్లి పాక గ్రామంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ విద్యుత్ బకాయి లు,మరమత్తులు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలి అని కోరారు. స్పందించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి దాడి సెట్టి రాజా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు అని అన్నారు. అలాగే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి జిల్లా పరిషత్ చైర్మన్ విపర్తి వేణు గోపాల్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

# బాలలపై దాడులు అత్యాచారాలు అరికట్టాలని ర్యాలీ



యానం నవంబరు 15, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానాం చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో చైల్డ్ లైన్ సే దోస్తీ (బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు)లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద పరిపాలనా అధికారి ఆర్.మునిసామి, ఎస్పీ బి.రఘు నాయగన్ జెండా ఊపి ప్రారంభించారు. చైల్డ్ కో ఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాలలపై దాడులు ,వేధింపులు ,అత్యాచారాలు హరికట్టలని , బాలలు హక్కులను కాపాడాలని ,బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని స్లోగన్స్ తో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివగణేష్ , ఎస్సై బి కనకారావు, చైల్డ్ లైన్ సిబ్బంది జి.వి.ఎస్ .తాతారావు,కె.దేవి శ్రీదేవి. హెచ్.నూకరత్నం, ఎన్. విజయ లక్ష్మీ, ఎమ్. గీత, బి.దుర్గాప్రసాద్ ,వివేకానంద పబ్లిక్ స్కూల్ పి.టి శ్రీనివాస్ ,టీచర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలు వెలికితీయాలి

## ఏపీ ఎస్ సి పి సి ఆర్ మెంబర్ ఆదిలక్ష్మి

కాకినాడ క్రైం, నవంబర్15, ప్రభాతవార్త : చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి టీచర్ పై ఉందని ఏపీ ఎస్ సి పి సి ఆర్ మెంబర్ ఆదిలక్ష్మి పేర్కొన్నారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకుని చైల్డ్ ఫండ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం, గైగోలుపాడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని హ్యాండ్ రైటింగ్, ఎస్సే రైటింగ్, క్యారమ్స్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిలక్ష్మి మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్య, క్రీడలతోపాటు పలు సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినప్పుడే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దగలమన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ లో జరిగిన కుడో నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ పైడికొండల లీలా మాహా లక్ష్మి ద్వారా విద్యార్థులకు ఆత్మలక్షణపై అవగాహన కల్పించి సత్కరించారు. జగన్నాధపురం కు చెందిన విద్యార్థిని సాయి సింధు కూచిపూడి నాట్యం అందర్నీ అలరించింది. మండల విద్యాశాఖ అధికారి గణేష్ విద్యార్థులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైగోలుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉమెన్ అండ్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ ప్రవీణ, సిడబ్ల్యూసీ మెంబర్ సంతోషి కుమారి, సిడిపిఓ పద్మావతి, ఇంచార్జ్ డిసిపిఓ రామకోటి, స్కూల్ విద్యా కమిటీ చైర్ పర్సన్ లోవరాజు, చైల్డ్ ఫండ్ ఇంటర్ నేషనల్ కోఆర్డినేటర్ రమణి చౌదరి, చైల్డ్ ఫండ్ ప్రతి నిధులు మేనేజర్ వానపల్లి లక్ష్మి పతి రావు,సుబ్రహ్మణ్యం, డానీ, రత్న, సునీత, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో గణిత క్లబ్ ప్రారంభం



యానం నవంబరు 15, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానాం శ్రీ చైతన్య పాఠశాలలో గణిత క్లబ్ ను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఏ పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిదిగా యానాం ఎస్ ఆర్ కే డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి ప్రభాకర్ విద్యార్థుల్లో గణితం పట్ల అవగావన కల్పిస్తూ గణిత శాస్త్రజ్ఞుల విశిష్టతను తెలియపరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రాచీన గణితం యొక్క విశిష్టతను విద్యార్థులు తెలుసుకుని వివిద గణిత పోటీ పరీక్షలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి సురేష్ ,పి గోపినాధ్,ఎమ్ శేషగిరిరావు,టి.వెంకటరత్నం,కుమార్,ఉషారాణి, విజయలక్ష్మి,గణిత ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం అలవర్చుకోవాలి..



అంబాజీపేట, నవంబర్ 15, ప్రభాతవార్త : పుస్తక పఠనంతో బుద్ధి వికసిస్తుందని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలలో లభించే పుస్తకాలలో ఉన్న విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ క్రిస్టోఫర్ కర్నేలియన్, కోనసీమ వినియోగదారుల స%శీ%ఘాల కన్వీనర్ అరిగెల బలరామమూర్తిలు అన్నారు. అంబాజీపేట శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శనను రికార్డు అసిస్టెంట్ జి.శ్రీనివాసు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గ్రంథాలయానికి నూతనంగా మంజూరైన పుస్తకాలను ఎంఈఓ ఆవిష్కరించారు. గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ జయంతి

సీతానగరం నవంబర్ 14 ప్రభాతవార్త : మండలంలో వివిధ చోట్ల మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అయిల శేషగిరి ఆధ్వర్యంలో కూనవరం గ్రామంలో నెహ్రూ జయంతిని, బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు దూలం అరుణ్ తేజ, ఉపాధ్యాయులు లక్ష్మణ్,నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొనగా మండలంలో చినకొండేపూడి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం సీపీఐఎంఎల్ రాష్ట్ర కమిటీ నాయకులు పలివెల వీరబాబు పళ్ళు, పెన్నులు పంపిణీ చేశారు. మండలంలో అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

# కూనవరంలో జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు.

సీతానగరం నవంబర్ 14 ప్రభాతవార్త : మండలంలో కూనవరం పంచాయతీ పరిధిలో జనసేన పార్టీ జగనన్న ఇల్లు, పేదల కన్నీళ్లు కార్యక్రమం రెండో రోజు చేపట్టింది. నియోజకవర్గ ఇంచార్జ్ మేడా గురుదత్తప్రసాద్ ఆధ్వర్యంలో మండల నాయకులు పాల్గొన్నారు. కూనవరం సచివాలయ సిబ్బందిని అడిగి పేదల ఇల్లు ఇప్పటివరకూ చేపట్టిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేడా మాట్లాడుతూ పేదల ఇల్లు పేరుతో వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ పథకాన్ని ఉపయోగించుకుని కొందరు లబ్ది పొందారని, పేదలకు మాత్రం ఒరిగింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమం సీతానగరం జనసేన పార్టీ కన్వీనర్ కరిచర్ల విజయ్, కాత సత్యనారాయణ, వీరమహిళ అరుణ కుమారి, కూనవరం జనసేన పార్టీ నాయకులు గేదల సత్తిబాబు, చిక్కాల నాగు,కోరుకొండ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పోసిబాబు, కోరుకొండ మండల జనసేన పార్టీ నాయకులు చదువు నాగు, చదువు ముక్తేశ్వరావు, కొచ్చర్ల బాబి, తెలగంశెట్టి శివ, రాజానగరం మండలం జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుంకర బాబి మెడిద వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

సీతానగరం నవంబర్ 14 ప్రభాతవార్త : మండలం పురుషోత్తపట్నం పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో విద్యుత్ స్థంభం పై పనులు చేస్తూండగా షాక్ గురై లాల్ ముండా (35) మృతిచెందాడు. ఇతర రాష్ట్రం నుంచి కాంట్రాక్ట్ పనులు నిమిత్తం జగనన్న ఇళ్ల నిర్మాణాలకు విద్యుత్ సరఫరా చేస్తూండగా స్థంభం పై మృతి చెందాడు. తోటి కార్మికులు కిందకు దింపగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై శుభ షేకర్ వివరాలు సేకరించి కేసునమోదు చేశారు.

# ఓర్వలేక ప్రతిపక్షాల ఆరోపణలు



కడియం,నవంబర్15(ప్రభాతవార్త) : పేదల ఇళ్ళ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సాక్షాత్తు దేశ ప్రధాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రశంసలు కురిపిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నాయని రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక నేతలతో కలిసి జేగురుపాడు జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను చందన పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలు పని లేక ప్రభుత్వంపై విమర్శలకు దిగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు మాని ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేయాలిఅని హితవు పలికారు. అ. ఈ కార్యక్రమంలో గిరజాల బాబు,యాదలస్టాలిన్ దొంతంశెట్టి చిన్న వీరభద్రయ్య తాడాల విష్ణు చక్రవర్తి, ఆకుల సుధాకర్ తిరుమల శెట్టి శ్రీనివాస్, ఈలి గోపాలం, వెంకటేశ్వరరావు, ప బోడపాటి సత్యనారాయణమూర్తి, సాపిరెడ్డి కామేష్, ఆరేటి వెంకటరావు, నాగిరెడ్డి వీర శివాజీ తదితరులు ఉన్నారు

# మండలం లో పలు సమస్యలును జిల్లా పరిషత్ మీటింగ్ లో చర్చించడం జరిగింది

## జడ్పీటీసీ ఎంపిపి



గోకవరం. నవంబర్.15. ప్రభాత. వార్త : జిల్లా పరిషత్ మీటింగ్లో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు గోకవరం మండలంలోని పలు సమస్యలను జిల్లా పరిషత్తు మీటింగ్ లో చర్చించడం జరిగినది సుమారు 50 సంవత్సరాలుగా గోకవరం గ్రామంలో హైస్కూలు రోడ్లో ఉంటున్న సుమారు వందమంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని గోకవరం మెయిన్ రోడ్ లో ఉంటున్న ట్రావెల్స్ బంగ్లాని వెంటనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి గెస్ట్ హౌస్ కట్టాలని దానికి సుమారు 20 లక్షలు రూపాయలు ఇవ్వాలని కోరడమైనది ఎర్రంపాలెం గ్రామంలో సుమారు 450 ఎకరాలకి స్లూయాజ్ గేట్ లేకపోవడం వలన ప్రకృతి వైపరీత్యాలు ఉన్నప్పుడు వరద నీరు వచ్చి పొలాలన్నీ పాడవుతున్నాయి గేట్ లేకపోవడం వలన పొలాలన్నీ పాడవుతున్నాయి కావున 10 లక్షల రూపాయలు కేటాయించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరడమైనది ఎర్రం పాలెం గోకవరం మధ్యలో ఉన్న సుమారు 2000 ఎకరాల పొలాలకి బురద కాల వలన చాలా ఇబ్బందులు అవుతున్నానందున సుమారు 20 లక్షలతో గట్టు నిర్మించాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోరడమైనది


**YELESWARAM NAGAR PANCHAYAT**

**e-Procurement Notice**

Online tenders are invited for ROC. No. 16/2019/E1 Dt. 16-11-2022 (14th FC – 2 works) Estimate amount of Rs. 2.00 Crores Last date of receipt of tenders on or before Dt: 23-11-2022 up to 5.30 P.M. further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 9652065430, 9652065431

Commissioner
Yeleswaram Nagar Panchayat.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభ్యున్నతి కోసమే జగనన్న బడుగు వికాసం

## - ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం, నవంబరు 15, (ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న బడుగు వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి దోహదం చేస్తుందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం రావులపాలెం ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ వద్ద బడుగు వికాసం పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరై ఆర్టీసీకి అద్దెకు ఇచ్చిన ఐదు బస్సులను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా బస్సు నడిపి సందడి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక పారిశ్రామిక విధానంలో భాగంగా రూపొందించిన జగనన్న బడుగు వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోయిందని, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే సమయం ఆసన్నమైందని అన్నారు. రావులపాలెం ఆర్టీసీ డిపో పరిధిలో 14.40 కోట్ల విలువైన 29 బస్సులను బడుగు వికాసం పథకం ద్వారా ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్.వి.ఎస్. నాగేశ్వరరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, అప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, కొత్తపేట, ఆలమూరు ఎంపీపీలు మార్గన గంగాధర్, తోరాటి లక్ష్మణరావు, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, ముత్యాల వీరభద్రరావు, సాకా ప్రసన్నకుమార్, ముదునూరి రామరాజు, తమ్మన శ్రీనివాస్, మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎం.ఎస్.ఆర్), దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, బొక్కా ప్రసాద్,బొక్కా కరుణాకరం, కొవ్వూరి వెంకట కనకదుర్గారెడ్డి, మన్యం భాను, సి.ఆర్.సి కార్యదర్శి కర్రి అశోక్ రెడ్డి, పితాని రాంబాబు, డిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ యడ్ల రాజీవ్, కొల్లి శ్యాంసన్, కప్పల మున్నా , తహశీల్దార్ వి.వి.వి సత్యనారాయణ, ఎంపీడీవోలు జి.రాజేంద్రప్రసాద్, నాతి బుజ్జి, డిపో మేనేజర్ కేడిఎంఎస్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యా కోసం వెళ్తున్న డాక్టర్లు కు సన్మాన కార్యక్రమం



దేవీపట్నం నవంబర్ 15(ప్రభాతవార్త): డాక్టర్లు నూర్జహాన్ బేగం, వంశీకృష్ణ ఉన్నత వైద్య విద్య కోసం విజయవాడ, గుంటూరు ఐదు సంవత్సరాలు పీజీ చేసేందుకు వెళ్తున్న శుభ సందర్భంగా ఇందుకూరుపేట, దేవీపట్నం హాస్పిటల్స్ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన సత్కారంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కుంజం మురళి, వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, మండల కన్వీనర్ కందులు బాబ్జి, సర్పంచ్ లు కారం కృష్ణ బాబు, కోసు లక్ష్మణ దొర ముఖ్య అతిథులుగా విచ్చేసి పుష్పగుచ్ఛం అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయంలో డాక్టర్ నూర్జహాన్ బేగం, డాక్టర్ వంశీకృష్ణ గత మూడున్నర సంవత్సరాల నుంచి కరోనా కష్టకాలంలో కూడా మండల ప్రజలకు తమ వంతు ఎనలేని సేవలు అందించడంలో మండలంలో గిరిజన ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా గుర్తుంటారని ఎంపీపీ కుంజం మురళి అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించాలి



అంబాజీపేట, నవంబర్ 15, ప్రభాతవార్త : శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ధనుర్మాస పూజలు, వార్షిక లక్ష తులసి పూజలు, కళ్యాణోత్సవాలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ చైర్మన్ మేడిది శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలు, నిత్య పూజల ఆదాయ వ్యయం, అర్చకులు సిబ్బంది వేతనాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మేడిది చిన్న, నయినాల ప్రభాకర్, రవణం హరి, రవణం రాము, సూదాబత్తుల రాము, పళ్ళ తాతాజీ, వీరా సతీష్, గొలకోటి రాజు,పరసా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు కృష్ణకు ఘన నివాళులు



జగ్గంపేట నవంబర్ 15 ప్రభాతవార్త : సినీరంగానికినూతన టెక్నాలజీని పరిచయం చేసిన స్వర్గీయ సినీనటుడు ఘట్టమనేని కృష్ణ అని జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా అన్నారు. టిడిపి నాయకులు ఎస్ ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ అల్లూరు సీతారామరాజు చరిత్రను కళ్ళకు కట్టినట్టుగా చూపించినట్టువంటి వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ అని కొనియాడారు వైసీపీ రాష్ట్ర సేవాదల్ జనరల్ సెక్రటరీ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ తెలుగు సినీ రంగాన్ని పోటీ తత్వంతో ధైర్యంగా కలర్ ను పరిచయం చేసిన వ్యక్తి కృష్ణ అన్నారు. జగ్గంపేట పంచాయతీ రాజ్ అతిథి గృహం కృష్ణ ఫ్యాన్స్ చే నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం కింగం రమణ పెద్దాడ రాజబాబు గఫూర్ రాయి బొండ రాజేష్ సాయి కృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు అమీర్, అలీ, దేవదాస్, మహేష్, కృష్ణ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట కు... కొత్త డిఎస్పి



కొత్తపేట నవంబర్ 15 (ప్రభాత వార్త) :జిల్లాల పునర్విభజన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తపేట నూతన సబ్ డివిజన్ ను ఏర్పాటు అయిన సందర్భంగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా కె.వి.రమణ నూతన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చిన కెవి రమణ అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యాలయంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అర్చకుల తో నూతన కార్యాలయాన్ని సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి డిఎస్పీ కెవి రమణకు ఆశీర్వచనాలు అందజేశారు. నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి రమణకు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ రజనీ , రాజోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, పి గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్ వారి ఎస్సై లతో స్వాగతం పలికారు.






# రజతోత్సవాల్లో భాగంగా ఈనెల 20న ప్రతిభాపాటవ పోటీలు

మామిడికుదురు. నవంబర్15 ప్రభాతవార్త : డీ -ఫెస్ట్ 2022 పేరుతో ఈనెల 27వ తేదీన జరగబోయే దీప్తి విద్యా సంస్థల రజతోత్సవాల్లో భాగంగా.. కోనసీమ స్థాయిలో మామిడికుదురులో ఈ నెల 20న హై స్కూల్, జూనియర్ కళాశాల స్థాయి విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ తెలిపారు. డీ- ఫెస్ట్ 2022 ఉత్సవాల కరపత్రాలను ఆయన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రతభా పోటీలను జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో సాంకేతిక పద్ధతులు పై వ్యాస రచన, సమాజాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై సెమినార్, అలాగే షెటిల్, టెన్నికాయిట్, చదరంగం, పరుగు, క్యారమ్స్, షాట్పుట్ అంశాల్లో పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని వివరించారు. కరపత్రాలను పాఠశాలలకు, కళాశాలలకు పంపించారు. ఈ కార్యక్రమంలో మోకా రంగారావు, గుబ్బల ఏడుకొండలు, విజయ్ సత్యప్రసాద్, యాలంగి రవి కుమార్, సుదర్శనం శ్రీనివాసాచార్యులు, మోసుగంటి సురేష్, పొన్నమండ సుబ్బారావు, గాదరాడ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయులు వారధి

# తహశీల్దార్ శ్రీ పల్లవి

అమలాపురం, నవంబరు 15 ప్రభాత వార్త : అమలాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో బాగంగా గ్రంథాలయ అధికారి జీఎస్ కె వర్మ అధ్యక్షతన ఈ నెల 14న ప్రారంభం అయిన రెండోవ రోజు న పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం తహశీల్దార్ శ్రీమతి పరమట శ్రీ పల్లవి గారు ప్రారంభించినారు . ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ , సుభాష్ చంద్ర బోస్ ప్రాథమిక పాఠ శాల విద్యార్ధిని విద్యార్థులు మరియు పాఠకులు, గ్రంథాలయ అభిమానులు పాల్గొన్నారు, శ్రీమతి పల్లవి గారు విద్యార్థులు లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు గ్రంథాలయాలు వారధి లాంటిదని, మీరందరూ ఉపయోగించి కొని మంచి పౌరులుగా తీర్చి దిద్దు కోవాలన్నారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయ సిబ్బంది పోలిశెట్టి సత్య నారాయణ మూర్తి , వాసిరెడ్డి గంగాధర రామారావు,రవితేజ, రాజా బాబు, గుత్తుల సత్య ప్రసాద్, ఆకుల భవాని తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాల పై ప్రతిపక్షాల దుష్ప్రచారం హేయమైన చర్య...

## -వైసీపీ మహిళా నేత జమ్మలమడక

కాకినాడ రూరల్, నవంబర్ 15 (ప్రభాతవార్త):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ఇళ్ల స్థలాలు, సొంత ఆస్తి ఇస్తుంటే తట్టుకోలేక ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం హేయమైన చర్య అని వైసీపీ మహిళ నేత జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. పేదలకు గృహనిర్మాణంకోసం ఇళ్ల స్థలాలను ఒక యజ్ఞంలో కొనసాగిస్తూ అర్హులైన వారికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఇంటి పట్టాలు,ఇళ్ళు మంజూరు చేస్తుంటే తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలు లేనిపోనిరాద్ధాంతం సృష్టిస్తున్నాయనీ, ఈ రాష్ట్రంలో బీద, బడుగు, బలహీన వర్గాలకు మంచి చేయటం ప్రతిపక్ష పార్టీలకు నచ్చకపోవటం శోచనీయమని జమ్మలమడక దుయ్యబట్టారు.రాష్ట్రంలో జనసేన, తదితర పార్టీలు జగనన్న ఇళ్ల పై చేస్తున్న రాద్ధాంతం పై మీడియాతో జమ్మలమడక మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్లస్థలాల ధరలు ఆకాశాన్నంటుతున్న సందర్భంలో అత్యంత విలువైన చోట్ల కూడా పేదల పక్షపాతిగా ఇంటి పట్టాలు పంపిణీచేసి ప్రతి ఒక్కరికీ పక్కా ఇంటిని కల్పించడం, వారి చేతిలో లక్షలాది రూపాయల ఆస్తిని పెట్టి పేద అక్కచెల్లెమ్మకు పూర్తి భరోసా నివ్వడం వైసిపి ప్రభుత్వం లక్ష్యం అని, ఆ లక్ష్యం దిశగా చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. వైయస్.జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 30.25 లక్షల ఇళ్లపట్టాలు పంపిణీచేయగా 21.25 లక్షలు ఇళ్లనిర్మాణం చేస్తున్నారని, వీటితోపాటు పీఎంఏవై వైయస్సార్ ఏహెపీ ( ఏపీ టిడ్కో) 2.62లక్షల ఇళ్లు ఇప్పుడు నిర్మాణం అవుతున్నాయన్నారు. స్థలాలకు చట్టబద్ధతను, పూర్తి న్యాయపరమైన హక్కులను ప్రభుత్వం కల్పించిందన్నారు.ప్రతిపక్షాలు ద్రుష్ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.

# కూనవరం సమస్యలపై జెడ్పీటిసి గుజ్జ విజయ గళం!



కూనవరం ప్రభాతవార్త నవంబరు:15 : కూనవరం మండలంలో గోదావరి వరదల వలన ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను స్థానిక జడ్పిటిసి గుజ్జ విజయ మంగళవారం నాడు కాకినాడ లో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రైతులు సకాలంలో పంటలు వెయ్యలేక తీవ్రా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రైతులకు కావాల్సిన పనిముట్లు రాయితీపై అందజేయాలని అలాగే రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు ఎరువులు అందించాలని కోరారు.రైతులకు మోటారు కనెక్షన్లు త్రీఫేస్ విద్యుత్ ఇవ్వాలని కూడా సమావేశంలో మాట్లాడారు. విద్య విషయంలో మండలం వెనుకబడి ఉందని నాడు నేడు లో పాఠశాలల ను తీసుకుని వసతులు కల్పించాలని వివరించారు. మండలంలో రహదారులు మెరుగు పరచాలంటూ మరీ ముఖ్యంగా గోదావరి వరదల్లో మండల ప్రజల కు ఉపయోగపడే కోతుల గుట్ట నుండి ఏడు రాళ్లపల్లి 19 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కూడా తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే వరదల్లో అత్యవసర సమయాలలో ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు.పలు ప్రధాన సమస్యలను సర్వసభ్య సమావేశంలో వివరించినట్లు ఆమె పేర్కొన్నారు.

# మంత్రి విశ్వరూప్ దంపతులు భట్నవిల్లి విజయదుర్గమ్మ కు ప్రత్యేక పూజలు



అమలాపురం రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త : అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో వెంచెసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మ వారిని మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, సతీమణి బేబి మీనాక్షి దంపతులు దర్శించుకుని, శ్రీ దుర్గమ్మ వారికి నిమ్మ కాయల మాల సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ 10 వ వార్డ్ కౌన్సిలర్ కొల్లాటి దుర్గా బాయ్, భట్నవిల్లి సర్పంచ్ తిరుకొటి సుజాత ఆనందరావు, వార్డు మెంబర్లు, తిరుకొటి సతీష్, గోపి రవి, ఆలయ కమిటి ధర్మకర్తలు మహిళలు తదితరులు ఉన్నారు.

# కత్తిపూడిలో అయ్యప్ప మాలాధారులకు అన్న సమారాధన



శంఖవరం : నవంబర్ 15 ప్రభాతవార్త : మండలంలోని కత్తిపూడిలో గల శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆవరణలో అయ్యప్ప మాలాధారులకు మంగళవారం టిఎన్ టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన గావించారు. అయ్యప్ప సేవా సమితి ఆవరణలో స్వాములు ప్రత్యేక పూజలు గావించగా, వెన్నా శివ అన్న సమారాధన భావించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో మాలాధారులైన భక్తులకు అన్న సమారాధన చేయడం ఆ భగవంతుడే తనకు కల్పించిన వరంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

